# దైవదర్శనానికి వెళ్ళి వస్తానని వ్యక్తి అదృశ్యం

**చేర్యాల,జూలై 20, ప్రభాతవార్త :** దైవదర్శనానికి వెళ్ళి తిరిగి వస్తానన్న వ్యక్తి అదృశ్యమైన సంఘటన చేర్యాలలో చోటు చేసుకుంది. చేర్యాల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చేర్యాల మండలం కడవేర్గు గ్రామానికి చెందిన కొయ్యాడ వెంకటేశం (35) ఈ నెల 15వ తేదీన ఇంటి నుండి వెళ్లే సమయంలో కుటుంబీకులకు చేర్యాలకు వెళ్ళివస్తానని చెప్పి సాయంత్రం వరకు తిరిగి రాకపోవడంతో భార్య ప్రేమ లత (నవనీత) ఫోన్ చేసి అడగడంతో తను జనగామ దగ్గర ఉన్నాను, సూర్యాపేట వద్ద ఎర్రవరం గుడికి వెళ్ళివస్తానని చెప్పి వెళ్ళాడని తిరిగి సాయంత్రం వరకు రాకపోవడంతో మళ్ళీ ఫోన్ చేయడంతో స్విచ్ఆఫ్ రావడంతో తెలిసిన బంధువుల ఇండ్లలో, చుట్టు పక్కల గ్రామాలలో వెతికిన తన భర్త ఆచూకీ తెలియలేదని భార్య ప్రేమలత (నవనీత) చేర్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వెంకటేశం ఇంటి నుండి వెళ్ళె సమయంలో తను వేసుకున్న దుస్తువులు లైట్ ఎల్లో కలర్ షర్టు, గ్రీన్ కలర్ ప్యాంట్ దరించి నలుపురంగులో కోల మొకం, ఎత్తు 5.8 కల్గి ఉంటాడని తెలిపారు. ఎవరికైన ఆచూకీ తెలిస్తే చేర్యాల పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.




# రేషన్ షాపులను పరిశీలించిన కేంద్ర విజిలెన్స్ కమిటీ సభ్యులు

**మెదక్ అర్బన్, జూలై20 ప్రభాతవార్త:**
మెదక్ జిల్లాలోని తూప్రాన్, మెదక్ పట్టణాలలో రేషన్ షాపులను కేంద్ర విజిలెన్స్ కమిటీ సభ్యులు డాక్టర్ ఉపేందర్, జీఎల్ శర్మలు గురువారం పరిశీలించారు. అనంతరం మెదక్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేషన్ షాప్‌లు, అంగన్వాడీ సెంటర్‌లు, హాస్టల్స్, స్కూళ్లలో బియ్యం నాణ్యతను, ఇబ్బందులను కేంద్ర విజిలెన్స్ కమిటీ సభ్యులు డాక్టర్ ఉపేందర్, జీఎల్ శర్మలు అడిగి తెలుసుకున్నారు. అలాగే రేషన్ షాపులు సమయపాలన పాటించాలని, తప్పకుండా కీరిజిష్టర్ అమలు చేయాలని, లబ్ధిదారులకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలన్నారు. ఫోర్టిఫైడ్ ప్రాముఖ్యతను ప్రజలకు తెలిసే విధంగా అవగాహన కల్పిం చాలన్నారు. అనంతరం మెదక్‌లో ఎంఎల్ఎస్ గోదాంను సందర్శించి బియ్యం నాణ్యతను పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌వో శ్రీనివాస్, డీఈవో, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ విజయలక్ష్మి, జిల్లా మెట్రోలజీ అధికారి, రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందిస్తున్న జిల్లా అదనపు నూతన కలెక్టర్ అగర్వాల్

## జిల్లా అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన గరీమా అగర్వాల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) ముజామిల్‌ఖాన్ పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా పదోన్నతిపై వెళ్లిన విషయం తెలిసిందే. కరీ ంనగర్ జిల్లాలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)గా పని చేసిన గరీమా అగర్వాల్ బదిలీపై సిద్దిపేటకు జిల్లా అదనపు కలెక్టర్‌గా వచ్చారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)గా పదవీ బాధ్యతలు స్వీక రించారు. అనంతరం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అం దించారు. 2019 ఐఎస్ బ్యాచ్‌కి చెందిన కలెక్టర్ గరీమా అగర్వా ల్ శిక్షణ కలెక్టర్‌గా యాదాద్రి భువనగిరి జిల్లాలో అనంతరం రెండు యేండ్లు రెండు యేండ్లు జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)గా కరీంనగర్ జిల్లాలో రెండు యేండ్లు విధులు నిర్వహించారు. దళిత బంధు పథకం, పోషక అభియాన్ కార్యక్రమం అమలు,నేషనల్ పంచాయతీ అవార్డు రావడానికి కృషి చేసి అందరి మన్ననలు పొం దారు. కాగా సీపీ శ్వేతను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క ను అందించారు. జిల్లా అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అగర్వాల్‌ను సీపీ శ్వేత అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా భౌ గోళిక పరిస్థితులను చర్చించారు.

## ఆర్టీసిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉంది

**సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ**




అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్, ఎంపిపి తదితరులు

**చిన్నకోడూరు, జూలై 20, ప్రభాతవార్త :** అర్టీసి సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. చిన్నకోడూరు మండల కేంద్రంలోని బస్టాండ్‌లో రూ.8 లక్షలతో నిర్మించ తలపెట్టిన ప్రహరీ గోడ నిర్మాణానికి అమె ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు కాముని ఉమేష్‌చంద్ర, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్, బిఅర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్‌తో కలిసి శంకుస్థాపన చేసి మాట్లాడారు. అర్టీసి సంస్థ ప్రయాణీకుల సౌకర్యం కోసం వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. అర్టీసి బస్సుల్లోనే ప్రయాణం సురక్షితంగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ అర్టీసి బస్సులో ప్రయాణం చేయాలన్నారు. మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రత్యేక చొరవ తీసుకొని సిద్దిపేట పాత బస్టాండ్‌ను మోడల్ బస్టాండుగా తీర్చిదిద్దారని తెలిపారు. బస్టాండు ప్రహరి గోడ నిర్మాణానికి నిధు లు మంజూరు చేసిన మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కొండం వనితరవీందర్‌రెడ్డి, ఎంపిటిసి పానుగంటి శారదరమేష్, కో-అప్షన్ సభ్యులు సాదక్, వార్డు సభ్యులు కొలను రఘు, బిఅర్ఎస్ నాయకులు, గ్రామస్తులు బబ్బు రు కనకయ్య(యేసు), బబ్బురు మల్లేశం, బబ్బురు మల్లయ్య, జి. సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన తన్వీర్

**పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నేతలుహాజరు**



మంత్రి హరీష్‌రావు సమక్షంలో చైర్మన్ పదవిని స్వీకారం చేస్తున్న మహ్మద్ తన్వీర్

**జహీరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** రాష్ట్ర ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ ఆర్పోరేషన్ చైర్మన్‌గా నియమితులైన మహ్మద్ తన్వీర్ గురువారం హైద్రాబాద్‌లోని బషీర్‌బాగ్‌లోని పరిశ్రమల కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన మహ్మద్ తన్వీర్‌ను రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్‌రావు, హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, బిఆర్ఎస్ నాయకులు ఢిల్లీ వసంత్, నామ రవికిరణ్ తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపి పూలమాలలు, శాలువాతో సన్మానించారు. మహ్మద్ తన్వీర్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి నియోజక వర్గంలోని ఆయా మండలాల్లోని గ్రామాల నుంచి బిఆర్ఎస్ నాయ కులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హైద్రాబాద్ తరలివెళ్లారు.

# కట్టలను తవ్వారు.. వదిలేశారు

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కోట్లాది రూపాయాలు వెచ్చించి చెరువులు, కుంటల మరమ్మత్తులకు మిషన్ కాకతీయ పథకంతో శ్రీకారం చుట్టింది. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం పనులపై అధికారుల పర్యవేక్షణ కరువై అస్తవ్యస్తంగా తయరయ్యాయి. గత నాలుగేళ్లుగా కొన్ని చెరువులను అర్థంతరంగా నిలిపి వేయడంతో కుంటల్లోననీళ్లు వృథాగా పోతున్న పట్టించుకునే వారు కరువైయ్యారంటూ క'నీళ్లు' పెట్టుకుంటున్న మండల ప్రజల ఆవేదనకు ప్రభాతవార్త అక్షర రూపమిది.**

**టేక్మాల్, జూలై 20 ప్రభాతవార్త:** ఎడ లేకుండా కురుస్తున్న వర్షాలకు అన్ని గ్రామాల్లోనచెరువులు, కుంటలు నిండుతుంటే పాలకుల అలసత్వం తోడై, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా టేక్మాల్ మండలంలోని వెల్పుగొండ గ్రామంలో గత నాలుగేళ్లుగా కుంటల్లోని నీళ్లు నిల్వ లేకుండా పోయింది. అసంపూర్తిలో ఒకటైన వెల్పుగొండ గ్రామంలోని అబ్బనికుంట, అంద్యాలకుంట, చిన్నంకుంట, తంప్లూర్ గ్రామంలో ద్యా రోని కుంట నిర్మాణం పనులను నాకేం తెలియదని ఎవరికి వారు అసంపూర్తిగా వదిలేశారు. పనులు చేస్తునే కట్ట,తూ ము మూయడం మరిచారు. దీంతో వచ్చిన వర్షం నీళ్లు కాస్తా నిల్వ ఉండకుండా అలాగే వెళ్లి పోతున్నాయి. దీంతో కుంట కింద ఉన్న ఆయా కట్టదారులు ఎన్నిమార్లు విన్నవించిన అధికారులు గాని కాంట్రాక్టర్లు గాని ఎవరు పట్టించుకోవడం లేదని ఆయా కట్టదారులు ప్రభాతవార్తతో ఆవేదన వ్యకం చేశారు. ప్రతి ఏడాది వార్త ఇరిగేషన్ శాఖపై పలువార్తలు రాసిన దున్నపోతుపై వానజల్లు కురిసినట్లు ఉందని మండల ప్రజలు మండిపడుతున్నారు. ప్రతికల్లోనవార్తలు రాగానే సంబంధీత కాంట్రాక్టర్ల దగ్గర అందిన కాడికి దండుకోవడం వల్లే పనులు జరగడం లేదని రైతులు అంటున్నారు. అసలు ఈ మండలంలో ఇరిగేషన్‌శాఖ అధికారులు ఎప్పుడు

**బిల్లులు రాలేదని మొండికేసిన కాంట్రాక్టర్**

**నాలుగేళ్లుగా కుంటల్లో నీరు నిల్వవని వైనం**

మాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అవసరం లేకున్నా చెరువులకు లక్షలాది రూపాయలు మంజూరు చేయించుకోని కాంట్రాక్టర్లు, అధికారులు కుమ్మక్కైయి ప్రభుత్వ నిధులను దుర్వి



నాలుగేళ్ల క్రితం తవ్వి వదిలేసిన కుంటకట్ట దృశ్యం

వస్తారో ఎప్పుడు వెళ్తారో అసలు ఉన్నారో లేదో అని ప్రశ్నిస్తున్నారు. కాగా బాద్యత లేని కొందరు కాంట్రాక్టర్లు అడపాదడపా పనులు చేసి చేతులు దులుపుకున్నారని ఆయా గ్రా

నియోగానికి పాల్పడ్డరాని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మించిన కట్టడాలపై పర్యవేక్షణ చేయాల్సి న అధికారులు మాముళ్ళ మత్తులో నిద్రిస్తున్నారేమో మరీ..!. ప్రజా ప్రతినిధులు. మిషన్ కాకతీయ పనులు కాస్తా కమిషన్ కాకతీయగా మారిందని పలువురు విమర్శిస్తున్నారు. ఇక మండల అధికారుల దర్శనం దొరకడం కష్టమే అని చెప్పొచ్చు. ఆసలు ఆ అధికారులను ప్రజలు, ప్రజా ప్రతినిధులు వారిని ఎవ్వరూ గుర్తించడం లేన్నట్లు తెలుస్తుంది. దీంతో ఈ అధికారుల పనితీరు ఏలా ఉందో ఇట్టే అర్థం అవుతుంది మరీ.

**పల్లెల్లో సమస్యలు పట్నంలో ఇరిగేషన్ అధికారులు**

పల్లేలో సమస్యలుంటే పట్టణాల్లోన అధికారులుంటున్నారు. ఇక మా సమస్యకు పరిష్కారం లేదా..మా భాదలు వినే వారులేరు సారూ.. టేక్మాల్ మండల పరిధిలోని వెల్పుగొండలో గత నాలుగేళ్లుగా అబ్బనికుంట పనులు మోదలు పెట్టి అర్థంతరంగా పనులు చేసి కట్టను తవ్వి నిర్లక్ష్యంగా వదిలేశారు. వచ్చిన నీళ్లు వచ్చినట్లు వెళ్లి పోతున్నాయి. దీంతో కుంటలో నీళ్లు లేవు, భూగర్భజలాలు తగ్గిపోయి పంటలు దెబ్బతింటున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. ఈ విషయం పలుమార్లు నాయకులకు అధికారులకు చెప్పిన వినిపించుకోవడం లేదన్నారు. ఐదేళ్లుగా ఇదే పరిస్థితి నెలకొందని అధికారులు మాత్రం హైద్రాబాద్‌లో ఉంటూ నెలనెల జీతాలు తీసుకుంటూ ఉద్యోగాలు చేస్తున్నారని రైతులు మండి పడుతున్నారు. రైతులు ఏమైనా పర్వలేదు ఈసమస్యలు మాకెందుకు అన్నట్లు ఉంది ఈశాఖ అధికారుల తీరు. ఈ మండలానికి సంబంధీత అధికారుల్వెరు మాకు తెల్వదంటున్నారు. ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చోరవ చూపాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

**ఇరిగేషన్ ఇఇ వివరణ**

పై విషయమై ప్రభాతవార్త ఇరిగేషన్ ఇఇ రవీంద్రకిషన్‌ను వివరణ కోరగా టేక్మాల్ మండల ఇప్పుడు కొలిక్కి వచ్చిందని మమల్నీ ఏం చేయమంటావ్, బిల్లులు చేశామని ఇంకా నా టేబుల్ మీదకు రాలేదని, ఈ ఏడాది పూర్తి చేస్తామని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు.

# పొంగి పొర్లుతున్న చెరువులు, చెక్ డ్యామ్‌లు



పొంగి పొర్లుతున్న చెక్ డ్యామ్

**వెల్దుర్తి, జూలై20 ప్రభాతవార్త:** గత మూడు రోజుల నుండి ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండల పరిధిలోని చెరువులు, కుటలు, చెక్ డ్యామ్‌ల్లోకి భారీగా వరద నీరు చేరడంతో పొంగి పొర్లుతున్నాయి. చిన్న చెరువులు, కుంటల్లోకి నీరు చేరి పొంగి పొర్లుతుండగా వెల్దుర్తిలోని దేవతల చెరులు, కుడి చెరువులోకి భారీ వరద నీరు చేరుతుంది. మండలంలో 146.6 మీల్లీ మీటర్ల వర్షపాతం కురిసినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. గురువారం మండలంలో నాలుగు ఇండ్లు వర్షానికి కూలిపోయాయి. వెల్దుర్తి, ధర్మారం, ఆరెగూడెం, బోదులగూడ గ్రామాలలో ఒక్కొక్కటి చొప్పున కూలిపోయినట్లు తెలిపారు. వర్షాలు ఇలాగే కురిస్తే ప్రజల నివాసం ఉంటున్న శిథిలావస్థకు చేరిన ఇండ్లు కూలిపోతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే మొన్నటి వరకు రైతులు వర్షం కోసం ఎదురు చూడగా అకస్మాత్తుగా వాతావరణ మార్పులతో మూడు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తుండటంతో హర్షం వ్యక్తం చేస్తున్నప్పటికీ మరో ప్రక్క అతివృష్టి నెలకొటుందోమోనని రైతులు అయోమయంలో పడ్డారు. ఇప్పటికే కొప్పులపల్లి వద్ద నిర్మించిన హల్దీ ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరడంతో జల కళను సంతరించుకోగా, హల్దీ వాగులో నిర్మించిన చెక్ డ్యామ్‌ల్లోకి నీరు చేరి పొంగి పొర్లుతున్నాయి. వివిధ గ్రామాల్లోని చెరువులు, కుంటల్లోకి భారీగా వరద నీరు చేరుతుంది. వెల్దుర్తిలోని దేవతల చెరువు తూము మరమ్మత్తులు చేయకపోవడంతో వస్తున్న వరద నీరు దిగువ భాగానిని వెళ్లిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే కుడి చెరువు తూముకు సైతం మరమ్మత్తులు చేయకపోవడం వల్ల గతంలో ఆయకట్టు రైతులు తూము వెనకాల ఉన్న కాలువను ధ్వసం చేసి సాగునీటిని తీసుకున్నారు. ప్రస్తుతం అది అలాగే ఉండటంతో వర్షాలు కురవడం వల్ల తూములో నుండి నీరు వృధాగా పోయే అవకాశాలు ఉన్నాయని, తూముకు ప్రమాదం ఏర్పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నారు.




పొంగిపొర్లుతున్న ఘనపురం ఆనకట్ట

**దంచి కడుతున్న వానలు..**


**పాపన్నపేట, జులై 20, ప్రభాతవార్త:** గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మంజీర నది పోటెత్తింది. ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం జలదిగ్బంధంలో చిక్కుకుంది. వాగులు వంకలు పొంగి పొర్లు తున్నాయి. పలు ఇండ్లు కూలి పోయాయి. ఎగువన కురుస్తున్న వర్షాలకు మంజీరా నదిలో 12వేల 5వందల క్యూసెక్కుల వరద నీరు చేరుకున్నట్లు అధికారుల రికార్డులు ధృవీకరిస్తున్నాయి. మంజీన నది పరవళ్ల తొక్కుతుండటంతో ఘనపురం ఆనకట్టు పొంగిపోర్లుతోంది. దిగువన ఉన్న ఏడుపాలయ వనదుర్గా భవాని మాత ఆలయం జల దిగ్బందంలో చిక్కుకోవడంతో ఆలయాన్ని అధికారుల సూచనల మేరకు మూసివేశారు. ఆలయ రాజగోపరంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయానికి వచ్చిన భక్తులు రాజగోపురంలోనే అమ్మవారిని దర్శించుకుంటున్నారు. మిన్‌పూర్, దుబ్బచెరువు అలుగు పడింది. మండంలోని రామతీర్థం గ్రామంలో కుర్మ రాములు ఇల్లు కూలిపోయింది. ఎడతెరిపి లేకుండా వానలతో జనాలు ఇండ్లకే పరిమితం కాగా పురాతన ఇండ్ల నివాసులు భయం గుప్పిట్లో రోజులు గడుపుతున్నారు. వ్యవసాయ భూముల్లో వ్యవసాయం పనులు ఆగిపోయాయి.

**జలమయమైన కాలనీలను పరిశీలించిన ఎమ్మెల్యే**

**మెదక్ అర్బన్, జూలై20 ప్రభాతవార్త:** గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జలమయమైన మెదక్ పట్టణంలోని పలు కాలనీలను మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పరిశీలించారు. గురువారం మెదక్ పట్టణంలోని సాయినగర్, వెంకట్రావ్‌నగర్ కాలనీల్లో పర్యటించి వరద నీరు నిండిన ప్రదేశాలను పరిశీలించారు. నీటిని వెంటనే క్లియర్ చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. వెల్‌కమ్ బోర్డు వద్ద పూర్తిగా కూడుకుపోయిన డ్రైనేజీని పరిశీలించారు. వెంటనే ఫైర్ ఇంజన్ తెప్పించి మున్సిపల్, ఆర్ అండ్ బీ అధికారులు మున్సిపల్ కార్మికుల ద్వారా కూరుకుపోయిన చెత్తా చెదారాన్ని క్లియర్ చేయించారు. అత్యవసరం ఉన్నచోట్ల సీసీ రోడ్లకు, మురికి కాలువల నిర్మాణానికి నూతనంగా ఎస్టిమేషన్ వేసి అందించాలని మున్సిపల్ చైర్మన్, అధికారులను ఆదేశించారు. వెంటనే నిధులు మంజూరు చేయించి నూతనగా కాలనీలలో ఎక్కడ సీసీ రోడ్డు అవసరం ఉందో అక్కడ సీసీ రోడ్డు, మురికి కాలువలు నిర్మించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఎంఎన్ కెనాల్ కాలువ ఓవర్ ఫ్లో కావడం వల్ల సాయినగర్ కాలనీలోకి నీరు వచ్చిందన్నారు. మున్సిపల్ కార్మికులతో నిలిచిన నీటిని కాలువల్లోకి వెళ్లేటట్లు చేయించాలన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, కౌన్సిలర్లు సమీయుదీనదన్, ఆర్‌కె. శ్రీనివాస్, జయరాజ్, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎం. గంగాధర్, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఉమర్, నాయకులు రాగి అశోక్, సాయిరాం, కొండ శ్రీనివాస్, మధు, జుబేర్, పడాల సతీష్, నవీన్, మోహన్, మున్సిపల్ డీఈ మహేష్, మున్సిపల్ ఏఈ సాయబాలాగౌడ్, ఆర్ అండ్‌బీ ఏఈ రియాజ్ తదితరులు ఉన్నారు.



కూలిన ఇల్లు



జలమయమైన కాలనీల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



టిఎస్ పిఆర్‌టియు సభ్యత్వాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

**ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే**

## సత్తా టిఎస్,పిఆర్‌టియుకే ఉంది


**ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఉద్యోగ, ఉపాధ్యాయుల జిపిఎఫ్, సరెండర్, మెడికల్ బిల్లులు గత యేడాది కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే మంజూరు చేయాలని ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిఎస్ పిఆర్‌టియు రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సభ్యత్వ వారోత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా శాఖ అధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్ ప్రాథమిక, కాలకుంటకాలనీ ప్రాథమికోన్నత పాఠశాలలల్లో అయన సభ్యత్వా నమోదు కార్యక్రమం ప్రారంభించి మాట్లాడారు. బిల్లులు పెండింగ్‌లో ఉండడం మూలంగా ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే సత్తా కలిగిన అత్యధిక సభ్యత్వం కలిగిన సంఘం టిఎస్.పిఅర్‌టియు అన్నారు. త్వరలోనే ప్రభుత్వాన్ని మెప్పించి ఒప్పంచి పిఅర్‌సి కమిషన్ వేయిస్తానని బదిలీలు, పదోన్నతులకు కృషి చేస్తానని తెలిపారు. బదిలీలు కానీ పక్షంలో పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేయిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో పిఅర్‌టియు జిల్లా శాఖ అధ్యక్షులు అదరాసుపల్లి శశిధర్ శర్మ, గౌరవాధ్యక్షులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి పంతం వెంకటరాజం, సిద్దిపేట అర్బన్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కత్తుల బాపురెడ్డి, బెంజరం నరసింహారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ముత్యాల సురేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పద్మ, జయ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కార్డు లేని కార్మికులు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలి


**బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటీ రాధాకృష్ణశర్మ**

**చిన్నకోడూరు, జూలై 20, ప్రభాతవార్త :**
లేబర్ కార్డు లేని కార్మికులు అందరూ తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలని బిఅర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటీ రాధాకృష్ణశర్మ అన్నారు. గురువారం చిన్నకోడూరు మండల కేంద్రంలో ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కాముని ఉమేష్‌చంద్ర, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్, బిఅర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. కార్మికులు విధిగా అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లేబర్ కార్డు పొందాలన్నారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుందన్నారు. అన్ని రంగాల కార్మికులు కార్డు లేనియెడల దరఖాస్తు చేసుకోవాలన్నారు. లేబర్ కార్డుతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో లేబర్ కార్డు లేని వారందరికీ మంత్రి క్యాంపు కార్యాలయంలో కౌంటర్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. ఉచితంగా లేబర్ కార్డు అందజేయడం జరుగుతుందన్నారు. కార్డు ఉన్న కార్మికునికి కూతురు పెళ్లికి రూ.30 వేలు, కూతురు లేక కోడలు ప్రసవం జరిగితే రూ.15 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. కార్మికులు నార్మల్‌గా చనిపోతే రూ.1,30,000 ప్రమాదవశాత్తు చనిపోతే రూ. 6 లక్షల 30 వేల ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ లేబర్ కార్డు పొంది ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో ఎఎంసి చైర్మన్ కొండం వనితరవీందర్‌రెడ్డి, ఎంపిటిసి పానుగంటి శారదరమేష్, కో-అప్షన్ సభ్యులు సాదక్ కార్మిక సంఘం నాయకులు చెరుకు నారాయణ, మాతంగి బాబు తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న వేలేటీ రాధాకృష్ణశర్మ

## శిక్షణకు బీఎల్‌వోలు తప్పనిసరిగా హాజరు కావాలి : కలెక్టర్



సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, జూలై20 ప్రభాతవార్త:**
ఫోటో ఎలక్టోరల్ స్పెషల్ సమ్మరి రివిజన్-2023 పై శిక్షణకు బీఎల్‌వోలు తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శిక్షణా కార్యర్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఎన్నికల విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి బీఎల్‌వోలు విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. గురువారం పురపాలక శాఖ సమావేశ మందిరంలో జిల్లా స్థాయిలో జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులచే ఏర్పాటు చేసిన బూత్ స్థాయి అధికారులు, ఫోటో ఎలక్టరల్ రోల్ స్పెషల్ సమ్మరి రివిజన్-2023పై శిక్షణ, అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ రాజర్షిషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సమర్థవంతంగా, స్పష్టమైన ఎలక్టోరల్ రోల్ తయారు చేయాలన్నారు. ఓటర్ల జాబితాలో మార్పులు చేయడంలో జాగ్రత్త వహించాలన్నారు. ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల జాబితాను నిర్ధారించాలని, గరుడ యాప్‌లో వివరాల నమోదు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. సమ్మరి రివిజన్‌లో లోటుపాట్లు సరిదిద్దుకొని ఏ దశలోనూ తప్పిదాలకు తావు లేకుండా ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఒక బూత్‌లో 1500 కన్నా ఎక్కువ ఓటర్లు ఉన్నా, 2 కిలో మీటర్ల దూరం పోలింగ్ స్టేషన్‌లు ఉన్నా కొత్త పోలింగ్ స్టేషన్ అనుమతి కోసం ఈసీఐకి ప్రతిపాదనలు పంపి అనుమతి తీసుకుంటామని తెలిపారు. చనిపోయిన ఓటర్ల విషయంలో మరణ ధీవీకరణ పత్రాన్ని పొంది, కుటుంబ సభ్యుల ద్వారా వాకబు చేసిన తరువాతే ఓటరు జాబితా నుండి తొలగించాలన్నారు. అనాథలు, ఒంటరి కూలీ కోసం ఊరూర తిరిగే వారం వివరాలను కూడా సేకరించి వారి స్థిర చిరునామా ఆధారంగా ఓటరుగా నమోదు చేయాలన్నారు. ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్, మెదక్ తహశీల్దార్ శ్రీని వాస్, బీఎల్‌వోలు, సూపర్ వైజర్లు, బీఎల్‌వోలు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్‌కు తరలి వెళ్తున్న కేజీబీవీ ఉపాధ్యాయులు

## ఛలో హైదరాబాద్.. ఎస్‌పీడీ కార్యాలయానికి బయల్దేరి వెళ్లిన కేజీబీవీ ఉపాధ్యాయులు

**అల్లాదుర్గం, జూలై20 ప్రభాతవార్త:** టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అల్లాదుర్గం కేజీబీవీ ఉపాధ్యాయులు గురువారం సమస్యల సాధన కోసం ఛలో హైదరాబాద్ ఎస్‌పీడీ కార్యాలయ ముట్టడికి బయల్దేరి వెళ్లారు. కేజీబీవీ, యూఆర్‌ఎస్, ఎస్‌ఎస్‌ల సమస్యలను పరిష్కరించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈహెచ్‌ఎస్ వర్తింపజేయాలని ఎస్‌పీడీ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నాకు అల్లాదుర్గం కేజీబీవీ ఉపాధ్యాయ బృందం తరలి వెళ్లింది. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఆందోళన చేసేందుకు అన్ని మండలాల నుండి పెద్దఎత్తున కేజీబీవీ ఉపాధ్యాయులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం కేజీబీవీ ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు కూలిన ఇండ్లు

### నష్టపరిహారం అందించాలని బాధితుల వేడుకోలు



వర్షానికి కూలిన ఇల్లు

**అల్లాదుర్గం, జూలై20 ప్రభాతవార్త:** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని కుమ్మరి అంజమ్మ ఇల్లు కూలిపోయింది. అలాగే మండల పరిధిలోని సీతానగర్ గ్రామంలో బాదని నాగయ్య ఇల్లు కూలిపోయింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పాత ఇండ్లు కూలిపోవడంతో అదృష్టవశాత్తు వారికి ఎలాంటి గాయాలు కాలేదు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో వర్షాల తాకిడికి పలు ఇండ్లు పూర్తి కూలగా, మరికొన్ని పాక్షికంగా కూలినట్లు ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. ప్రభుత్వం ఈ కూలిన ఇండ్ల బాధితులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధితులు కుమ్మరి అంజమ్మ, బాదని నాగయ్యలు రెవెన్యూ అధికారులను కోరారు.

## పండ్ల తోటల పెంపకానికి రైతులకు రాయితీ

### - ఉద్యానశాఖ అధికారి శైలజ

**గుమ్మడిదల, జులై 20, ప్రభాతవార్త:** గ్రామీణ ఉపాధిహామీ, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రోత్సాహం కింద భారీ రాయితీ లభిస్తుందని మండల ఉద్యానశాఖ అధికారి శైలజ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణం మార్పులు, పరిస్థితులు, ఆరోగ్య పరిరక్షణ కోసం రోగనివారణ శక్తి పెంచాలంటే పండ్లు, కూరగాయలు మనం తినే ఆహారంలో భాగం చేసుకొని పండ్ల తోటలను సాగు చేయడానికి ప్రభుత్వం రైతులకు ప్రోత్సాహం కింద గ్రామీణ ఉపాధిహామీ, హార్టికల్చర్ ద్వారా తోటల పెంపకానికి రాయితీ ఇస్తుందని తెలిపారు. రైతులు పండించే మామిడి, జామ, నిమ్మ, దానిమ్మ, మునగ, సపోటా, బత్తాయి, నేరేడు, డ్రాగన్ ఫ్రూట్స్, కొబ్బరి, చితఫలం మొదలగు తోటల పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందన్నారు. అలాగే అన్ని రకాల కూరగాయలు, మునగా మొక్కలను కూడా అందిస్తున్నట్లు తెలిపారు. ఉపాధిహామీ జాబ్ కార్డు కలిగి ఉండి అనువైన భూమి, నీటి సౌకర్యం ఉండాలని అయిదు ఎకరాల లోపు ఉన్న షెడ్యూల్ కులాలు, తెగలు, చిన్న సన్నకారు రైతులకు రైతుపై మొక్కలు బిందు సేద్యం పరికరాలు మొక్కలు నాటి నుంచి ఊతం, ఎరువు వేసినందుకు ప్రతి మొక్కకు రూ.50 చొప్పున ఖర్చుల నిమిత్తం రూ.10లు తోట నాటిన సంవత్సరం నుంచి 4 సంవత్సరాల వరకు రాయితీ ప్రోత్సాహకాలు ఇవ్వడం జరుగుతుందని, నగదు రూపంలో రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. పండ్లు తోటల, కూరగాయల పెంపకం, రాయితీ పొందేందుకు జులై 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## మంత్రి కిషన్‌రెడ్డిని పోలీసులు అడ్డుకోవడం సరైన పద్ధతి కాదు

### నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్

**నర్సాపూర్, జులై 20.ప్రభాతవార్త:**

బాట సింగారం గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్‌ల ఇండ్ల నిర్మాణాలను పరిశీలించడానికి వెళ్తున్న తెలంగాణ బిజెపి రథసారథి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని పోలీసులు అడ్డుకోవడం సరైన పద్దతి కాదని పేర్కొంటు ఆయనను అరెస్టు చేయడాన్ని నిరసిస్తు నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర క్యాబినెట్ హోదాగల ఒక కేంద్రమంత్రిని పోలీసులు ప్రవర్తించిన పద్దతి సరైనది కాదని అన్నారు. పోలీసులు టిఆర్‌ఎస్ పార్టీకి తొత్తులుగా మారి ఈ విదంగా వ్యవహరించడం ఎంత వరకు సమంజసమన్నారు. ఎప్పుడు టిఆర్‌ఎస్ పార్టీయే అధికారంలో ఉండదని రానున్నది బిజెపి పార్టీయే అధికారంలోకి వస్తుందన్నారు. పోలీసులు ఒకె పార్టీకి తొత్తులుగా మారకుండా అన్ని పార్టీలను సమానంగా చూడాలన్నారు ఇప్పటికైనా పోలీసులు ఈ తీరు మార్చుకోవాలని నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్ హెచ్చరించారు.

## నూతన ఎస్‌ఐగా కాశీనాథ్ బాధ్యతలు స్వీకరణ

**పెద్దేముల్,జూలై20,ప్రభాతవార్త :** పెద్దేముల్ నూతన ఎస్‌ఐగా కాశీనాథ్ గురువా రం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్న పోలీస్‌లకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## యువతకు ఉపాధి అవకాశం

### - బిసి సంఘం కన్వీనర్ రాజ్‌కుమార్

**తాండూరు, జూలై 20, ప్రభాతవార్త :** తాండూరు ప్రాంత యువతకు ఉపాధి కల్పించేందకు తనవంతు కృషి చేయడం జరి గిందని బిసి సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు, తాండూరు నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్ తెలిపారు. తాండూరులో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అతిపెద్ద ఫ్యాషన్, హోమ్, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ఆండ్ కిరాణ హైపర్ విషాల్ మెగా మార్ట్ సంస్థలో స్థానికులకు ఉపాధి కల్పించి తన బాధ్యతను నిరూపించుకున్నారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడు తూ.. పట్టణంలోని మల్లప్పమడిగ సమీపంలో ఏర్పాటు చేస్తున్న విషాల్ మెగా మార్ట్‌లో స్థానిక యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో సంస్థ ప్రతినిధులతో మాట్లాడి సుమారు 45 మంది స్థానిక యువతకు ఉపాధి కల్పించడం జరిగిందని తెలిపారు.



భారీ వర్షాలు కురుస్తున్నందున నర్సాపూర్‌లో పురాతన, శిథిలావస్థకు చేరుకున్న భవనాలను ఇండ్లను పరిశీలిస్తున్న మున్సిఫల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ , మున్సిపల్ వైస్ ఛైర్మన్ నహిమొద్దీన్ తదితరులు



కూలిన ఇ ళ్లను పరిశీలిస్తున్న సర్పంచ్ తోడేటి రమేష్

# ఎడతెరిపి లేకుండా వర్షం.. కూలుతున్న ఇళ్లు

### నర్సాపూర్‌లో పురాతన ఇళ్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ వైస్ ఛైర్మన్

**నర్సాపూర్, జులై 20.ప్రభాతవార్త:** గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండాబారీ నుండి అతిభారీ వర్షా లు కురుస్తున్నందున నర్సాపూర్ పట్టణంలోని పురా తనమైన ,శిథిలావస్థకు చేరుకున్న ఇండ్లను గురువారం నర్సాపూర్ మున్సిఫల్ కమీషనర్ వెంకట్‌గోపాల్, మున్సి పల్ వైస్ ఛైర్మన్ నహిమొద్దీన్‌లు కలిసి పరిశీలించారు. నర్సాపూర్ మున్సిఫల్ పరిధిలోని 2, 3, 5, 6, 7, 9 వ వార్డులో పర్యటించారు. ఈ వార్డుల్లో గల పురాతన , శిథిలావస్థకు చేరుకున్న భవనాలు, ఇండ్లు కూలీ పోయే ప్రమాదమున్నందున అట్టి భవనాల్లో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని తెలియజేస్తు అటి భవ నాల, ఇండ్ల యజమానులకు నోటీసులు అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా రోడ్ల పై, మురికి కాలువల్లో పడిపోయిన భవన ,ఇండ్ల శిథిలాలను జెసిబితో తొలిగించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ వర్షాలు మూడు నుంచి నాలుగు రోజులు కురువనున్నందున ప్రజలు అందరు జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. ఈ మేరకు ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగాలని, చిన్న పిల్లలు, పెద్దలు ఇండ్లలోనే ఉండి బయటకు వెళ్లకుండాతగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. ప్రజలు కరెంటు స్థంబాలకు, విధ్యుత్ వైర్లకు దూరంగా ఉండాలన్నారు. రోడ్లన్ని జలమయమైనందున నీటి గుంతల వైపు చిన్నపిల్లలను వెళ్ళనీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇట్టి బారీ వర్షాలు కురుస్తు న్న నేపథ్యంలో నర్సాపూర్ మున్సిపాలిటీ ద్వార రెండు అత్యవసర బృందాలు ఏర్పాటు చేయనైనదని తెలిపారు. ఏదైనా అత్యవసర సమయాల్లో ఈ క్రింది ఫోన్ పెంబర్‌ల కు 9440220362, 9441762876, 98497507 97 నెంబర్‌లకు ఫోన్ చేసి సంప్రదిం చగలరని వారు తెలియజేశారు.

#### తుజాల్‌పూర్ గ్రామంలో...

**నర్సాపూర్, జులై 20.ప్రభాతవార్త:** గత రెండు, మూడు రోజులుగా ఎడతెలిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నర్సాపూర్ పట్టణంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటన్నారు. ఈ మేరకు నర్సాపూర్ పట్టణంలోని విఘ్నేశ్వర కాలనీలో వర్షానికి నీరు రాగా కాలనీ అంత జలమయం అయ్యింది. దీంతో కాలనీ ప్రజలు బయటకు వెళ్లకుండా ఇండ్లల్లోనే ఉంటున్నారు. బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. అంతేగాక నర్సాపూర్ మండల పరిధిలోని తుజాల్‌పూర్ గ్రామంలో ఈ వర్షానికి గ్రామానికి చెందిన మంగళి శ్రీనివాస్ కు చెందిన నివాస పూరిళ్ళు వర్షానికి కూలీపోయింది. దీంతో ఆ కుటంబం తలదాచుకోవడానికి కూడ వీలు లేకుండా పోయింది. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంటం వల్ల ప్రజలు ఇండ్లలో నుండి బయటకు రావడం లేదు. ఈ వర్షం కారణంగా నర్సాపూర్ బస్టాండ్ రోడ్డు మొత్తం నిర్మానుషంగా మారింది. కాగా అవసరమున్న కొంత అడపా దడాపా రోడ్డు లో తిరుగుతున్నారు. కాగా ఈ వర్షం రైతుల్లో ఆనం దం కలుగుతుందని చెప్పవచ్చు ఆగకుండా రోజంతావర్షం కురుస్తుండటంతో రైతులు వరి నాట్లు వేయడం కుదరడం లేదు కాగా చెరువుల్లలో , నీళ్ళు వస్తాయన్నా ఆశ, అదేవిదంగా బోర్ బావుల్లో భూగర్భజలాలు పెరుగుతాయని రైతులు తయ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాగా వర్షాకాలం ప్రారంభమైనప్పటినుండి సక్రమంగా వర్షాలు కురువక పోగా రైతులు ఒకింత ఆందోళనకు గురయ్యారు కాగా ప్రస్తుతం ఈ వర్షం కురియడంవల్ల రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు రోజుల తర్వాత వర్షం కురియడం తగ్గినట్లైతే రైతులు వరి నాట్ల పనుల్లో నిమగ్నమవుతారు

#### శిథిలావస్థకు చేరిన ఇండ్లలో ఉండొద్దు

**హుస్నాబాద్, జూలై20, ప్రభాతవార్త**

శిథిలావస్థకు చేరిన ఇండ్లల్లో ప్రజలు ఉండవద్దని సర్పంచ్ తోడేటి రమేష్ అన్నారు. గురువారం రోజున మండలంలోని పందిల్ల గ్రామంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామానికి చెందిన పూజారి రాజయ్య, తాదూరి కనుకవ్వ, తాదూరి లింగం లిండ్లు కూలిపోగా వారి ఇండ్లను సర్పంచ్ రమేష్ పరిలించారు. ఈ సందర్భంగా వారికి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. వెంటనే వారిని ఆ ఇండ్ల నుండి సురక్షిత ప్రాంతాలకు వెల్లాలని సూచించారు. ఇ ండ్లు కూలిన వారికి ప్రభుత్వం నుండి నష్ట పరిహారం అందించేందకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ వర్షాలు ఎక్కువగా పడుతున్న నేపథ్యంలో ప్రజలు అత్యవసర సమయంలో తప్పితే భయటకు రావొద్దని, గ్రామంలో శిథిలావస్థకు చేరిన ఇండ్లలో ఉన్న ప్రజలు వెంటనే ఆ ఇంట్లో నుండి సురక్షిత ప్రాంతాలకు వెల్లాలని సూచించారు.



తుజాల్‌పూర్ గ్రామంలో మంగళి శ్రీనివాస్‌కు చెందిన పూరిళ్ళు కూలిన దృశ్యం



బిక్షపతిని కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలుపుతున్న తెలంగాణా జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండం మోహన్‌రెడ్డి

## టిఎస్‌టిపిసి ఛైర్మన్ బిక్షపతిని కలిసిన మోహన్‌రెడ్డి

**నర్సాపూర్, జులై 20.ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ ఛైర్మన్ గా పదవీబాధ్యతలు చేపట్టి ప్రమాణ స్వీకారం చేస్తున్న మఠం బిక్షపతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలంగాణా గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, తెలంగాణా జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు అయిన గుండం మోహన్‌రెడ్డి గరువారం నాడు హైద్రాబాద్‌లో తెలంగాణ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ కార్యాలయంలో మర్యాధ పూర్వకంగా కళిశారు. తెలంగాణ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ ఛైర్ పర్సన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన మఠం బిక్షపతిని తెలంగాణ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ కార్యాలయంలో కలిసిన గుండం మోహన్‌రెడ్డి మఠం బిక్షపతికి పుష్పగుచ్ఛం ఇచ్చి తన అభినందనలు తెలియజేశారు.

## మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి


### -మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న



మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

**హుస్నాబాద్,జూలై20,ప్రభాతవార్త** మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ద తీసుకోవాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. గురువారం రోజున పట్టణ కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాల వికాస స్వచ్చంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్యం పై హుస్నాబాద్, కోహెడ, చిగురుమామిడి ,అక్కన్నపేట మండలాలకు సంబందించిన సంఘం మహిళా ప్రతినిధులకు క్యాంసర్, కిడ్నీ, బిపి, షుగర్‌తో పాటు వివిధ అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి వాటర్ ఫెడరేషన్ అధ్యక్షులు కేడం లింగమూర్తి అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన మున్సిపల్ ఛైర్‌పర్సన్, సామాజిక ఆరోగ్య కేంద్రం హుస్నాబాద్ సూపరిండెంట్ రమేష్‌రెడ్డి, చిగురుమామిడి మెడికల్ ఆఫీసర్ ధర్మానాయక్ ,గైనకాలజిస్ట్ రమాదేవిలు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో వాటర్ ఫెడరేషన్ అధ్యక్షులు కేడం లింగమూర్తి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, వాటర్ ఫెడరేషన్ డైరెక్టర్ అయిలేని మల్లిఖార్జునరెడ్డి, సంఘం ప్రతినిధులు జ్యోతి, నిర్మళతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న బిఆర్‌ఎస్ నాయకులు

**గుమ్మడిదల, జులై 20, ప్రభాతవార్త:**

గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామంలో బంక నిర్మల అనారోగ్యంతో మరణించడం జరిగింది. స్థానిక బిఆర్‌ఎస్ పార్టీ నాయకుల ద్వారా సమాచారాన్ని తెలుసుకున్న పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తన సోదరుడు బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మధుసూదన్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దోమడుగు శంకర్, బిఆర్‌ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు మహేష్, రమేష్, రవీందర్, వీరయ్య, మధు, నర్సింలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



బిఎల్‌వోలకు అవగాహన కల్పిస్తున్న అధికారుల దృశ్యం

## ఎన్నికల నిర్వహణపై సిబ్బందికి అవగాహన

**హుస్నాబాద్,జూలై20,ప్రభాతవార్త** ఎన్నికల నిర్వహణ, ఓటర్ లిస్ట్ నమోదు పై ఆర్డీవో బెన్ షాలోమ్ గురువారం రోజున ఎలక్రానిక్ ప్రొటెక్ట్ ద్వార బూత్ లెవల్ అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల తహశీల్ధార్‌లు, డిప్యూటి తహశీల్ధార్‌లు, సీనియర్ సహాయకులు, గిరిదావర్‌లు, ఎంపివోలకు ఎన్నికల నిర్వహణతో పాటు ఓటర్‌లిస్ట్ జాబితా రూపకల్పన, జాబితా నుండి పేర్ల తొలగింపుకు సంబందించిన విషయాలను వివరించారు. అవగాహన అనంతరం ఇదే అశంపై అధికారులకు వ్రాత పరీక్ష నిర్వహించారు.

**సమీకృత కార్యాలయాల నిర్మాణ పనులు పరిశీలించిన ఆర్డీవో...**

హుస్నాబాద్‌లోని కిషన్‌నగర్‌లో అధునాతన పద్దతిలో నిర్మాణం జరుగుతున్న సమీకృత కార్యాలయాల నిర్మాణ పనులకు ఆర్డీవో బెన్‌షాలోమ్ గురువారం రోజున సందర్శించి పరిశీలించారు. ఈ సందర్బంగా జరుగుతున్న పనులను పరిశీలించి ఇంజనీర్లు, నిర్మాణ యాజమాన్యంతో మాట్లాడారు. భవన నిర్మాణం పూర్తవుతున్న నేపథ్యంలో కార్యాలయానికి వచ్చేందుకు సిసిరోడ్డు నిర్మాణంతో పాటు గదులకు డోర్లపనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ తహశీల్ధార్ గియాస్ ఉన్నిసా బేగం, డిప్యూటి తహశీల్ధార్ సతీష్, సీనియర్ అసిస్టెంట్ ఎల్లయ్య, ఆర్ఐ యాదగిరితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ పట్ల జాగ్రత్తలు పాటించాలి

### -మండల ప్రజలకు ఏఈ, ఎస్‌ఐల సూచన

**ఝరాసంగం, జులై 20, ప్రభాతవార్త:** ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు విద్యుత్ పట్ల తగు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని విద్యుత్ ఏఈ సరళ, ఎస్‌ఐ రాజేదర్‌రెడ్డిలు వివరించారు. తడిసిన విద్యుత్ స్థంభాలను పట్టుకోకూడదని, తడిసిన విద్యుత్ మీటర్లను ముట్టరాదన్నారు. ఇంట్లో ఏర్పాటు చేసుకున్న స్విచ్ బోర్డులను తడి చేతులతో తాకకూడదన్నారు. పొడిగా ఉన్న చిన్న కర్రతోకాని ప్లాస్టిక్ వస్తువులతో కాని స్వచ్‌లు వేసుకోవాలన్నారు. విద్యుత్‌కు సంబంధించి ఏ వస్తువులను తడి చేతులతో ముట్టుకోరాదని వివరించారు. చిన్నారులను విద్యత్ వస్తువులకు దూరంగా ఉండేలా చూసుకోవాలని ఏఈ, ఎస్‌ఐలు సూచించారు.

## రేణుక ఎల్లమ్మ దేవాలయంలో వేలంపాట

**శంషాబాద్ జూలై20,ప్రభాతవార్త :** హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై శంషాబాద్ మండలంలోని ఘాన్సీమియా గూడ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం టెంకాల విక్రయం ,టెంట్ హౌస్, పూల డెకరేషన్‌కు సంబంధించిన వేలంపాటను గురువారం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ గుగ్గిళ్ల రామ నాథ్ అధ్యక్షతన జరిగిన వేలంపాట కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా దేవాలయ శాఖ ఇన్స్‌పెక్టర్ మధుబాబు ,ఈవో వెంకన్న నిర్వహించారు. ఈ వేలం పాటలో మహబుబ్‌నగర్ ప్రాంతానికి చెందిన అరుణ్ కుమార్ నాలుగు లక్షల 82 వేల రూపాయలకు స్వాధీనం చేసుకున్నారు. టెంట్ హౌస్ అదే గ్రామానికి చెందిన నందు రెండు లక్షల 20వేల ఐదు వందలకు పూల డెకరేషన్ పవన్ కుమార్ 64 వేల రూపాయలకు వేలం పాటలు దక్కించు కున్నారు. ఒక సంవత్సరం పాటు వీరికి హక్కులు ఉంటాయి. కార్యక్రమంలో సర్పంచ్ దేవిక జగన్ గౌడ్, ఎంపిటిసి సభ్యుడు పూసలపాటి యాదయ్య గౌడ్, గ్రామపంచాయతీ సభ్యులు నీరటి నరేష్ ముది రాజ్, దేపల్లే సుజాత మల్లేష్ గౌడ్, రవీందర్ గౌడ్, దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులు, జిల్లా వెంకటేష్ ముదిరాజ్‌పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులకు అందజేయాలి

### -మండల బిజెపి అధ్యక్షుడు బందయ్య

**చౌడపూర్ జూలై20,ప్రభాతవార్త :** నిర్మాణం పూర్తయి మూడెళ్లు అయినా రెండు పడకల గదుల ఇండ్లను అర్హులకు అందజేయ కపోవడానికి కారణాలు ఏంటని రాష్ట్ర ప్రభుత్వాన్ని మండల బిజెపి అధ్యక్షుడు బందయ్య ప్రశ్నించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షు డు కిసన్ రెడ్డి పిలుపుమేరకు మండల పరిధిలోని అడవి వెంకట పూర్ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మండ ల బిజెపి పార్టీ శ్రేణులు సందర్శించారు. బందయ్య మాట్లాడు తూ....డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి మూడేళ్లు కాక ముందే, అర్హులకు అందక ముందే శిథిలావస్థకు చేరుకున్నాయ ని, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా డబులల్ బెడ్ రూమ్ ఇండ్లు మారాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అర్హులున్నా వారందరికీ వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.



మున్సిపల్ ఛైర్‌పర్సన్‌కు వినతి పత్రం అందిస్తున్న శ్రీ కేశవ దేవాలయ నిర్మాణ కమిటి సభ్యులు

## శ్రీ కేశవ దేవాలయ నిర్మాణ కార్యవర్గం ఎన్నిక

**హుస్నాబాద్,జూలై20,ప్రభాతవార్త** శ్రీకేశవ దేవాలయ నిర్మాణ కమిటి హుస్నాబాద్ కార్యవర్గాన్ని గురువారం రోజున ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా వరియోగుల మురళీధర్‌స్వామి, ప్రధాన కార్యదర్శిగా వరియోగుల ప్రశాంత్, కోశాధికారిగా మంతెన శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా ఆకుల వెంకట్, వరియోగుల సుదర్శనస్వామి, వల్లపు రాజు, ఉపాధ్యక్షులుగా వరియోగుల అనంతస్వామి ,చల్ల రాజు, కోమటి సత్యనారాయణ, అయిలేని మల్లిఖార్జునరెడ్డి, గౌరిశెట్టి సత్యనారాయణ, బత్తుల శంకర్‌బాబు, గౌరవ సలహాదారులుగా పందిల్ల శంకర్, కేడం లింగమూర్తి, బొలిశెట్టి శివయ్య, వరియోగుల శ్రీనివాస్, గడిపె మల్లేష్, సహాయ కార్యదర్శులుగా అయిలేని సంజీవరెడ్డి, వాసుదేవశర్మ, హరిదాసు శ్రీనివాస్, పబ్బ శ్రీనివాస్, పెట్టుగడి శ్రీనివాస్, వంగ రాజు, చింతల శ్రీకాంత్, కార్తిక్, గౌరవ సభ్యులుగా నన్నె అజయ్, అయిలేని మల్లారెడ్డి, అక్కు శ్రీనివాస్, రాగుల శ్రీనివాస్, కందుకూరి సదానందం, వెంకటేశ్వర్లు. శ్రీనివాస్, రాంప్రసాద్, మాటూరి ప్రేమ్‌కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా ఎన్నికైన నాయకులు శ్రీ కేశవ దేవాలయ నిర్మాణం కొరకు కృషి చేస్తామన్నారు. ఆలయ నిర్మాణం కొరకు ప్రజల సహకారం ఉండాలన్నారు.

#### ఆలయ ప్రహరీ గోడకు నిధులు మంజూరు చేయండి

హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో శ్రీ కేశవ దేవాలయ స్థలానికి ప్రహరీ గోడ నిర్మించేందుకు మున్సిపాలిటీ నుండి నిధులు మంజూరు చేయాలని ఆ సంఘం దేవాలయ నిర్మాణ కార్యవర్గం గురువారం రోజున మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్నకు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సంఘం అధ్యక్షులు వరియోగుల మురళీదర్‌స్వామి, వరియోగుల ప్రశాంత్, రావుల శ్రీనివాస్, అనంతస్వామి, శ్రీనివాస్, రాంప్ర సాద్, కిరణ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై

**దౌల్తాబాద్, జులై 20 ప్రభాతవార్త :** కురుస్తున్న భారీ వర్షాలతో మండల ప్రజ లు అప్రమత్తంగా ఉండాలని దౌల్తాబాద్ ఎస్సై రమేశ్‌కుమార్, దౌల్తాబాద్ మం డల తహసీల్దార్ కార్యాలయ రెవెన్యూ అధికారులు తెలిపారు. గురువారం వారు వేర్వేరుగా విలేకరులతో మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు తడిసిన విద్యుత్ స్తంభాలు, గోడలను తాకరాదన్నారు. విద్యుత్ షాక్‌తో ప్రమాదా లు సంభవించే అవకాశం ఉంటుందన్నారు. పురాతన ఇళ్లలో నివసించే వారు అప్రమత్తంగా ఉంటూ ప్రత్యామ్నాయ మార్గలను ఎంచుకొని సురక్షిత ప్రాంతాల్లో ఉండాలన్నారు. రైతులు వ్యవసాయ పొలాల్లో తడిసిన స్టార్టర్‌లు, బాక్స్‌లను ముట్టుకోవద్దు అన్నారు. చిన్న పిల్లలు, ఈతరాని వారు ఎట్టి పరిస్థితుల్లో చెరువుల్లోకి ఈతకు వెళ్లరాదన్నారు. వాహనదారులు ప్రయాణించే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి, గుంతలు ఏర్పడి నీ రు నిలిచి ఉండటంతో ప్రమాదాలకు దారి తీస్తుందన్నారు.

## అంకితభావంతో పనిచేసే ఉద్యోగులకు గుర్తింపు

**కొడంగల్,జూలై 20ప్రభాతవార్త**

విధి నిర్వహణలో అంకిత భావంతో ప్రజలకు సేవలందించే అధికారులకు సమాజంలో ఎల్లప్పుడు మంచి గుర్తింపు ఉంటుందని వివిధ పార్టీల నాయకులు మున్సిపల్ కౌన్సిలర్‌లు మధుసుదన్‌యాదవ్, వెంకట్‌రెడ్డి, ఎండీ.యుసుఫ్, కొడంగల్ నయ్యూం, కృష్ణంరాజు తదితరులు అన్నారు. కొడంగల్ ఎస్సై విధులు నిర్వహిస్తు దోమ పోలీస్‌స్టేషన్ ఎస్సైగా బదిలీ వెళ్ళిన రవిగౌడ్‌కు వివిధ పార్టీల నాయకులు, పోలీసు సిబ్బంది గురువారం స్ధానిక రాఘవేంద్ర ఫంక్షన్‌హాల్‌లో ఏఎస్సై బాలకిషన్, హెడ్‌కానిస్టేబుల్ శివరాములుగౌడ్‌ల అద్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని, అయితే వారు విధి నిర్వహణలో అందించిన సేవలను ప్రజలు ఎల్లప్పుడు గుర్తించుకుంటారన్నారు. అదే కోవలో కొడంగల్ ఎస్సై గా రవిగౌడ్ తన 15 నెలల కాలంలో ప్రజలకు విశేష సేవలు అందించారని, ఎలాంటి వివాదాలకు తావు ఇవ్వకుండా నిష్పక్షపాతంగా సేవలు అందించారని కొనియాడారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలతో మమేకమై చిన్నారి హత్య కేసును సైతం ఛేదించి ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎస్సై రవిగౌడ్ మాట్లాడుతు శాంతిభద్రలకు పెట్టింది పేరు కొడంగల్ అంటూ ఇక్కడి ప్రజల అదరాభిమాలు తనకు ఎంతగానో అటక్టు కున్నాయి, ఈ ప్రాంత ప్రజల అభిమానం తన జోవితంలో గుర్తుంచుకుంటానన్నా రు. అనంతరం వివిధ పార్టీల నాయకులు, పోలీసు సిబ్బంది ఎస్సై రవిగౌడ్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ కాశప్ప, టీ.పకీరప్ప, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సును సద్వినియోగం చేసుకోండి

-జహీరాబాద్ డిపో మేనేజర్ రజని కృష్ణ

**జహీరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** ప్రయాణీకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బస్సు సౌకర్యాన్ని ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని జహీరాబాద్ టిఎస్ ఆర్టీసి డిపో మేనేజర్ రజని కృష్ణ పేర్కొన్నారు. గురువారం డిపో మేనేజర్ మాట్లాడుతూ జహీరాబాద్ డివిజన్ పరిధిలోని మండల కేంద్రమైన రాయికోడ్ నుంచి కుసునూర్, మాటూరు, ఖాన్ జమాల్‌పూర్, ఇటుకపల్లి, నాగ్వార్ గ్రామాల మీదుగా రాయికోడ్ బస్టాండ్‌కు ఉదయం 9.15 గంటలకు చేరుకుంటుందన్నారు. సాయంత్రం 5.30 గంటలకు రాయికోడ్ నుంచి నాగ్వార్ మీదుగా రాయికోడ్ నుంచి జహీరాబాద్‌కు చేరుకుంటుందన్నారు. కోహీర్ చౌరస్తా నుంచి ఝరాసంగం మండలంలోని జీర్లపల్లి గ్రామం మీదుగా బోరేగావ్, బోపన్‌పల్లి నుంచి ఝరాసంగంకు బస్సు సౌకర్యం కల్పించినట్లు, ప్రయాణీకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## బిఆర్ఎస్‌లో భారీగా చేరిన యువత



ఎమ్మెల్యే మాణిక్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన యువ నాయకులు

**జహీరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నాయకత్వంలో రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పట్టణానికి చెందిన యువ నాయకులు మెహమ్మద్ ఫయ్యాజ్ నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పేర్కొన్నారు. ఫయ్యాజ్ ఆధ్వర్యంలో 60 నుంచి 70 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియొద్దిన్ సమక్షంలో పార్టీలో చేరగా ఎమ్మెల్యే యువ నాయకులకు బిఆర్ఎస్ ఖండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు.

## పార్టీ కోసం శ్రమించే వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుంది

-మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్

**శివ్వంపేట, జూలై20 ప్రభాతవార్త:** పార్టీ బలోపేతం కోసం శ్రమించే వారికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందని, ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా మారిందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వై. రమణాగౌడ్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మరో 20 సంవత్సరాలు కేసీఆర్ నాయకత్వంలోనే ప్రజల ఆశీర్వాదంతో అధికారం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి నాయకత్వంలో ఈ నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించి ఆదర్శంగా నిలిచిందన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు మదన్‌రెడ్డి నాయకత్వంలో శివ్వంపేట మండలం దంతాన్‌పల్లి గ్రామానికి చెందిన ములుగు నాగేశ్వరరావును మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులుగా నియమించడం జరిగిందని అన్నారు. ఈ మేరకు ఈ నియామకాన్ని అధికారికంగా ప్రకటిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నియామకానికి సహకరించిన మండల ప్రజాప్రతినిధులు, నాయకులకు రమణాగౌడ్ ప్రత్యేకగా కృతజ్ఞతలు తెలిపారు.

## వేణమాధవ్‌ను అరెస్టు చేసిన పోలీసులు



విలేఖరులతో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర నాయకులు నెమలికొండ వేణుమాధవ్

**సదాశివపేట, జులై 20, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు నెమలికొండ వేణుమాధవ్‌ను పోలీసులు గురువారం ఉదయం ముందస్తుగా అరెస్టు చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డి పిలుపు మేరకు డబుల్ ఇండ్లను పరిశీలించేందుకు హైద్రాబాదులోని బాట సింగారంకు వెళతారన్న ముందస్తు చూపుతో బిజెపి నాయకుడిని అరెస్టు చేసి పోలీసు ఠాణాకు తరలించారు. పోలీసు ఠాణా ఆవరనలో వేణుమాధవ్ స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధమన నీతితో వ్యవహరిస్తోందని విచారం వ్యక్తం చేశారు. ప్రజల గొంతుకలను, బిజెపి నాయకులను అక్రమంగా అరెస్టులు చేయడం తగదని హెచ్చరించారు. అర్హులైన వారికే డబుల్ బెడ్ రూం ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులో బిజెపి నాయకులు అదరరని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ మాజీ అసెంబ్లి కన్వీనర్ శ్రీకాంత్, బిజెపి దళిత మోర్చా కార్యదర్శి బైండ్ల చిన్న తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్‌టీపీసీ కార్పోరేషన్ చైర్మన్ కలిసి అభినందనలు తెలిసిన బీఆర్ఎస్ నాయకులు



టీఎస్‌టీపీసీ కార్పోరేషన్ చైర్మన్‌ను కలిసిన గడిపెద్దాపూర్ నాయకులు

**అల్లాదుర్గం, జూలై20 ప్రభాతవార్త:** ఆందోల్ నియోజకవర్గంలోని వట్‌పల్లి మండలం మరువెల్లి గ్రామానికి చెందిన మఠం భిక్షపతి టీఎస్‌టీపీసీ కార్పోరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా హైదరాబాద్‌లో ప్రమాణ స్వీకారానికి అల్లాదుర్గం మండలంలోని గడిపెద్దాపూర్, అల్లాదుర్గం, నియోజకవర్గంలోని ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు భారీగా తెరలి వెళ్లారు. తెలంగాణ ఉద్యమకారుడైన మఠం భిక్షపతికి టీఎస్‌టీపీసీ కార్పోరేషన్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం హైదరాబాద్‌లో ఉన్నందున ఆయనకు అభినందనలు తెలిపేందుకు హైదరాబాద్‌కు తరలి వెళ్లారు. బీఆర్ఎస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తున్నటువంటి మారుమూల గ్రామానికి చెందిన భిక్షపతికి చైర్మన్ పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రి హరీష్‌రావు, ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కరణ్‌లకు నియోజకవర్గంలోని కార్యకర్తలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయనను కలిసిన వారిలో గడిపెద్దాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు దుర్గారెడ్డి, అలీ హుస్సేన్, కృష్ణాగౌడ్ తదితరులు ఉన్నారు.

### హిమాలయ వెల్నెస్ నుంచి సరికొత్త క్రీమ్ క్లెన్సింగ్ బేబీ బార్

దేశంలో ప్రముఖ వెల్నెస్ బ్రాండ్లో ఒకటైన హిమాలయ వెల్నెస్ కంపెనీ తమ బేబీ కేర్ రేంజ్ క్రీమ్ క్లెన్సింగ్ బేబీ బార్కి పిహెచ్ 5.5తో కొబ్బరి పాల ప్రోటీన్ మరియు ఇతర సహజ పదార్థాల మిశ్రమం పోషకాలతో సుసంపన్నమైన కొత్త జోడింపుతో విడుదల చేశామని ప్రకటించింది. బేబీ భార్ను ప్రత్యేకంగా నవజాత శిశువులు సున్నితమైన చర్మం కలిగిన శిశువుల కోసం 5.5 పిమెచ్బ్యాలెన్స్లో రూపొందించగా ఇది 100శాతం సబ్బు రహితంగా ఉంటుంది.



జలమయమైన వసంత్ విహార్ కాలనీ దృశ్యం



సర్దార్ తండాలో వానకు ఇల్లు కూలిపోయిన దృశ్యం



పూసల పాడ్‌లో పంట పొలాల్లోకి చేరిన వర్షపు నీరు



ముకుంద నాయక్ తండాలో గిరిజనుల ఇల్లు పడిపోయిన దృశ్యం

# వర్షంతో కాలనీలు జలమయం

## కూలుతున్న పురాతన ఇళ్లు.. పొంగిపొర్లుతున్న రోడ్లు .. భయాందోళనలో ప్రజలు

**జహీరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** ఎడతెరపి లేకుండా గురువారం తెల్లవారు జాము నుంచి కురుస్తున్న భారీ వర్షానికి పట్టణంలోని వసంత్ విహార్ కాలనీ దిగువ ప్రాంతం పూర్తిగా జలమయమయింది. కాలనీలో దిగువ ప్రాంతంలో ఉన్న ఇండ్లన్నీ మోకాలు లోతు వరకు నీటిలో మునిగిపోయాయి. ఇండ్ల చుటూ నీరు చేరడంతో ఇంటి నుంచి బయటకు వచ్చే ఆస్కారం లేకుండా పోవడంతో కాలనీ వాసులు విచారం వ్యక్తం చేస్తున్నారు. వర్షపు నీటిలో ఎక్కడ విషపురుగులు వస్తాయోమో అన్న భయంతో కాలనీ వాసులు భయంగుప్పిట్లో కాలాన్ని వెళ్లదీస్తున్నారు. ఎప్పుడు వర్షం కురిసాన కాలనీ పూర్తిగా జలదిగ్బందం అవుతుందని మున్సిపల్ అధికారులకు పలు మార్లు విన్నవించినా పరిష్కారానికి చర్యలు తీసుకున్న పాపాన పోలేదని కాలనీ విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న నీరు క్రింది ప్రాంతానికి పోయేందుకు సరైన కాలువలు లేని కారణంతోనే కాలనీ నీట మునిగిపోవాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు, పాలకులు పట్టించుకుని సమస్య పరిష్కారానికి శాశ్వత చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులతో పాటు పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### కురుస్తున్న వానలు.. కూలుతున్న ఇళ్లు

**కంగ్టి, జులై 20, ప్రభాతవార్త:** ఎడతెరపి లేకుండా వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో గ్రామాలు తడిసిముద్దవుతున్నాయి. గ్రామాల్లోని పురాతన ఇండ్లు కూలిపోతుండటంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. మండలంలోని సర్దార్ తండాలో గోతి జోదరాజ్‌కు ఇల్లు పూర్తిగా కూలిపోగా వచ్చు నాయక్ తండా పంచాయితీ పరిధిలోని ముకుంద నాయక్ తండాలో రాథోడ్ సంతోష్ ఇంటి గోడ కూలిపోయింది. నిరంతరంగా కురుస్తున్న వార్షలతో తమ ఇండ్లు ఎక్కడ కూలిపోతాయో అన్న భయంతో ఆయా గ్రామాల్లోని ప్రజలు భయం భయంగా ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని నివాసం ఉంటున్నారు. ఇండ్లు కూలిన తరుణంలో నివాస గృహాల్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణహాని తప్పిందని చెప్పవచ్చు.

### పంట పొలాల్లోకి వర్షపు నీరు

**నాగల్‌గిద్ద, జులై 20, ప్రభాతవార్త:** ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో గ్రామాలు తడిసిముద్దవడంతో పాటు రైతులు సాగు చేసుకుంటున్న పంటలు సైతం నీట మునిగిపోతున్నాయి. మండల పరిధిలోని పూసాల్‌పాడ్, వల్లూర్, ఊట్‌పల్లి, మక్టాపూర్ తదితర గ్రామాల్లో రైతులు సాగు చేసుకుంటున్న పత్తి, కంది, పెసర, సోయ పంటల్లో వర్షపు నీరు నిలిచి ఉంటుండంతో పంటలు ఎదిగే అవకాశాలు ఉండవని రైతులు మదన పడుతున్నారు. మం డలంలో 34 మిమి వర్షపాతం నమోదయినట్లు రెవిన్యూ రికార్డులు దృవీకరిస్తున్నాయి.

### గుంతలమయమైన రోడ్డు

మండలంలోని పూసల్‌పాడ్ సమీపంలోని రోడ్డు పూర్తిగా గుంతలమయం కావడంతో అటుగా ప్రయాణించే ఆస్కారం లేకపోవడంతో వాహన చోదకులు అవస్థలకు గురవుతున్నారు. ఇటీవల ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మండలంలోని ఆయా గ్రామాలు తడసిముద్దవు తున్నాయి. పూసల్‌పాడ్‌కు వెళ్లే రోడ్డు పరిస్థితి మరీ దారు ణంగా తయారయిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు మాణిక్‌రావు పాటిల్ విచారం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలకు వెళ్లే రోడ్ల పరిస్థితి దారుణంగా ఉన్నా పాలకులు, అధికారులకు పట్టకపోవడం విడ్డూరంగా ఉందని మాణిక్‌రావు దుయ్యబట్టారు. వర్షం పడిన తరుణంలో అటు గుండా ప్రయాణించడం నరకంగా మారిందని మాణిక్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు, పాలకులు వెంటనే స్పందించి మరమ్మత్తు దిశలో ఉన్న రోడ్లను వెంటనే బాగు చేయించాలని మాణిక్‌రావు పాటిల్ డిమాండ్ చేశారు.

## తిరుపతి ఆలయ వైభవం ఉట్టిపడేలా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం

### రూ.30 కోట్లతో ప్రణాళికులు : మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కలియుగ ప్రత్యక్ష దైవంగా కొలిచే తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి అలయం సిద్దిపేటలో కొలువు దీరనుందని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు తెలిపారు. హైదారాబాద్ రాష్ట్ర సచివాలయం నుంచి అర్‌అండ్‌బి కార్యదర్శి శ్రీనివాసరాజుతో కల్సి గురువారం తిరుపతిలో ఉన్న టిటిడి ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సిద్దిపేటలో నిర్మించే టిటిడి అలయ నమూనానను పరిశీలించారు. ఇటీవల సిద్దిపేటలో టిటిడి ఇంజనీరింగ్ అధికారులు, స్థపతి పర్యటించి అలయ నిర్మాణానికి అవసరమైన అలయ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. స్థలాన్ని క్షేత్రస్థాయిలో తిరిగి కొలతలు తీసుకున్నారు. దానికి అనుగుణంగా అలయ నిర్మాణ నమూనా, డిజైన్స్‌ను రూపొందించారు. ఈ నేపథ్యంలో అలయ నమూనా, డిజైన్స్‌పై హైదారాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి తిరుపతిలోని టిటిడి ఇంజనీరింగ్ అధికారులతో మంత్రి హరీష్‌రావు వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. తిరుపతి వెంకటేశ్వర స్వామి అంటే ప్రజలు ఇష్ట దైవంగా.. ఇలావేల్పుగా కొలుస్తారని అలాంటి అలయం సిద్దిపేటలో నిర్మించడం గొప్ప అదృష్టమన్నారు. సాక్షాత్తు కలియుగ దైవమైన తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి అలయం మాదిరిగానే సిద్దిపేట టిటిడి అలయం నిర్మించాలని, చుట్టు ప్రాకారం భక్తులు కలియ తిరుగెల ఉండాలని అధికారులకు సూచించారు. భక్తుల సౌకర్యార్థం అన్ని వసతులతో నిర్మాణం చేపట్టాలని.అలయం తిరుపతి వైభవంగా ఉట్టిపడేలా ఉండాలన్నారు. అలయ నిర్మాణ పనుల శంకుస్థాపన వచ్చే శ్రావణ మాసంలో చేసేలా చూడాలన్నారు. టిటిడి ఇంజనీరింగ్ అధికారులతో అలయ నమూనాను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిశీలించి పలు సూచనలు చేశారు.

### విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్న రాష్ట్ర సర్కారు

**కోహేడ, జూలై 20, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురువుతుందని, విద్య అభివృద్ధికి నిధులు కేటాయించకుండా రాష్ట్ర విద్యారంగ ప్రగతి అగిపోయిందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డమైన అరవింద్, దాసరి ప్రశాంత్‌లు మండిపడ్డారు. హుస్నాబాద్ నుంచి కోహేడ చేరుకున్న సైకిల్ యాత్రను ఉద్దేశించి గురువారం మాట్లాడారు. రాష్ట్రంలో నెల రోజులు గడస్తున్నా ఇప్పటీ వరకు వసతి గృహాలలో నోట్ బుక్‌లు, యూనిఫామ్, పెట్టెలు,పెండింగ్ బిల్లులు విడుదల చేయలేదని దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు ఇప్పటీ వరకు పాఠ్యపుస్తకాలు ఇవ్వలేదని..లెక్చరర్స్ లేరని గెస్ట్ లెక్చరర్స్ రెన్యూవల్ చేయ లేదన్నారు. మెనూ చార్జీలు పెంచినట్లు అర్భాటాలు చేసి ఇప్పటీ వరకు మెనూ అమలు చేయడం లేదన్నారు. పాఠశాలల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజురియంబర్స్‌మెంట్‌లు విడుదల చేయాలన్నారు. విద్యాక్షేత్ర స్థాయిలో విదా్యరంగ సమస్యలు పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా చేపట్టడం జరుగుతుందన్నారు కొండ ం సంజీవ్‌కుమార్, నాచారం శేఖర్, సంతోష్, భరత్, ప్రశాంత్, మధు, ప్రవీణ్, రాంచరణ్ పాల్గొన్నారు.

### దరఖాస్తుల గడువును పెంచాలి : కో-ఆప్షన్ సభ్యులు హైమత్

**మిరుదొడ్డి, జూలై 20, ప్రభాతవార్త :** మైనార్టీ మహిళలకు కెసిఆర్ ఇస్తున్న స్వయం ఉపాధి కుట్టుమిషన్ దరఖాస్తుల గడువును పెంచాలని కో-అప్షన్ సభ్యులు హైమత్ కోరారు. గురువారం అయన మిరుదొడ్డిలో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం నిరుపేద మైనార్టీ కుటుంబాలకు ఉచితంగా కుట్టుమిషన్ అందిస్తామని ప్రకటించడం ఎంతో సంతోషకరమన్నారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగా దుబ్బాక నియోజకవర్గంలో మైనార్టీలకు సమాచారం అందకపోవడం మూలంగా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి నిరుపేద కుటుంబాలకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు పెంచాలన్నారు. మైనార్టీలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్ అందించడం పట్ల సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

### ఈవిఎం మిషన్లతో ఓటు వేసే విధానంపై అవగాహన

**అక్కన్నపేట, జూలై20, ప్రభాతవార్త** మండలంలోని రేగొండ, మల్‌చెరువుతండా గ్రామాలలో గురువారం రోజున ప్రజలకు హుస్నాబాద్ గిరిదావర్ సుహాసిని ఆధ్వర్యంలో ఈవిఎం మిషన్ల పని తీరుతో పాటు ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ ఆదేశాల మేరకు హుస్నాబాద్ ఆర్డీవో బెన్‌షాలోమ్ సూచనలతో వచ్చే ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునే తీరును వారికి అర్థమయ్యేలా వివరించారు. జూనియర్ అసిస్టెంట్ కరీంతో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు



చెన్నాయిపల్లిలో చెరువును తలపిస్తున్న పంటచేలు

### కురుస్తున్న వానలు.. నిండిన కుంటలు,చెరువులు

**చిన్నశంకరంపేట,జూలై 20, ప్రభాతవార్త:** రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కుంటలు,చెరువులు నిండిపోయాయి. గజగట్లపల్లిలో బుధవారం అర్ధరాత్రి విద్యుత్తు స్తంభం విరిగిపడటంతో గురువారం మధ్యాహ్నం వరకు విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జంగరాయి-చందాపూర్ గ్రామాలకు వెళ్లే రహదారి వెంట ఉన్న వంతెనపై నుండి నీరు పారుతుంది. అంబాజీపేట పెద్ద చెరువు ఆయకట్టు నీటితో నిండి పోయింది. సంగాయపల్లి, చెన్నాయిపల్లి, మదూర్ గ్రామాలలోని కుంటలు నిండిపోయాయి. గజగట్లపల్లిలోని దామర చెరువు అలుగు పారుతుంది. చాలా ప్రాంతాలలో పంట పోలాలు చెరువులను తలపిచాయి. అన్నధాతలకు వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయని ఓ వైపు సంతోషంగా ఉన్న ఇలాగే వర్షాలు కురిస్తే పంటలు పాడైపోతాయని ఆందోళన చెందుతున్నారు.

### ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన అవసరం

ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



మిర్జాపల్లిలో పోచమ్మ అమ్మవారికి బోనం ఎత్తుకున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**చిన్నశంకరంపేట,జూలై 20, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన అవసరం అని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధి మిర్జాపల్లిలో నిర్వహించిన గ్రామ దేవత పోచమ్మ అమ్మవారికి బోనాన్ని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సమర్పించారు. ఆమె వెంట జడ్పీటీసీ సభ్యురాలు పట్లోరి మాదవి, బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు రాజు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, సర్పంచి బక్కనగారి శ్రీనివాస్‌రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గోన్నారు.

### 116వ రోజులు చేరిన రిలే నిరాహార దీక్షలు

**రామాయంపేట,జూలై 20, ప్రభాతవార్త:** రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాని చేస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారానికి 116వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ 1990వ సంవత్సరానికి ముందు రామాయంపేట ప్రాంతం ఎ విధంగా అభివృద్ధి చెందింది, అప్పటి ముఖ్యమంత్రి టీ అంజయ్య ఆధ్వర్యంలో రామాయంపేట అభివృద్ధి పథంలో ముందుకు సాగిందని, తరువాత నుండి ఈనాటి వరకు రామాయంపేట ఎ విధంగా వెనుకబడుతున్నదో ప్రజలందరు గమనిస్తున్నారన్నారు. ఇప్పటికైన రామాయంపేట అభివృద్ధి కావాలంటే ఎకైక మార్గం రెవెన్యూ డివిజన్ అని, తక్షణమే రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేసే విధంగా స్థానిక నాయకులపైనే ఉందని జెఏసి నాయకులు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులను నిలదీసి రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసే విధంగా నిలదీయాలని కోరారు. జోరు వానలో సైతం రిలే నిరాహర దీక్షలు కోనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గోన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

### జిల్లాలో నిర్మాణంలో ఉన్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

**సిద్దిపేట రూరల్, జూలై 20, ప్రభాతవార్త :** రాష్ట్ర అర్థిక, అరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అదేశాల మేరకు జిల్లాలో నిర్మాణ దశలో ఉన్న పలు ప్రభుత్వ అసుపత్రులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ అదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో గురువారం అయన జిల్లా వైద్య అరోగ్యశాఖ, టిఎస్ఎంఎస్ఐడిసి, నిర్మాణ ఏజెన్సీలతో జిల్లాలో నిర్మాణ దశలో ఉన్న పలు ప్రభుత్వ అసుపత్రుల పనుల పురోగతిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వెయ్యి పడకల ప్రభుత్వ అసుప త్రి పనుల్లో అధిక మొత్తంలో కూలీలను సమకుర్చుకుని పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాల న్నారు. అసుపత్రిలో ప్రతి డిపార్టుమెంట్, ఎలక్ట్రిసిటి, పార్కింగ్, టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్ ఇలా ప్రతిదీ సమకూర్చుకొని అధునా తనమైన ఫర్నిచర్ అక్సిజన్ ప్లాంట్ సమకూర్చుకోవాలని అదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో అగస్టు చివరి కల్ల ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. నర్సింగ్ కళాశాల 50 పడకల ఎంసిహెచ్ హాస్పిటల్-హుస్నాబాద్, వంద పడకల ఎంసిహెచ్ హాస్పిటల్ గజ్వేల్, 30 పడకల జనరల్ హాస్పిటల్ చేర్యాల నిర్మాణ ఏజెన్సీలతో మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు వచ్చిన తన దృష్టికి తేవలని పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. కేంద్రీయ మెడికల్ స్టోర్, 50 పడకల ప్రభుత్వ అయుష్ అసుపత్రి భవనాల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి కాంట్రాక్టర్‌లు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులోగా అందివ్వాలన్నారు. వెటర్నరీ కళాశాల శంకుస్థాపన చేసి రెండు నెలలు దాటిన ఇంకా పనులు ప్రారంభం కాలేదన్నారు. పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గట్లమల్యాల, మిర్జాపూర్,30 సబ్ సెంటర్లు నిర్మాణంలో ఉన్నవి త్వరగా పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనులు ప్రజాప్రతినిధులు పరిశీలిస్తూ పనులు త్వరగా పూర్తి చేసేలా చూడాలన్నారు. సిద్దిపేట టూ టౌన్, గజ్వేల్ ఎసిపి అఫీస్, ములుగు, గౌరారం ఇతర పోలీసు స్టేషన్ల నిర్మాణా లను పూర్తి చేయాలని అదేశించారు. సమావేశంలో టిఎస్ఎంఎస్ఐ డిసి ఎండి చంద్రశేఖర్‌రెడ్డి, సీఈ రాజేందర్‌కుమార్, ఎస్ఈ సురేం దర్‌రెడ్డి, నిర్మాణ ఏజెన్సీలు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

### డ్రైవరన్నలకు అండగా.. కంఠారెడ్డి తిరుపతిరెడ్డి చేయూత

2 లక్షల రూపాయల ప్రమాద భీమా సౌకర్యం

ఈ నెల 22 నుండి ప్రమాద భీమా కార్యక్రమం

**మెదక్ మున్సిపాలిటీ, జూలై20 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేండ్లు అవుతున్నప్పటికీ రాష్ట్రంలో కార్మికులకు ప్రభుత్వం చేసిందేమి లేదని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మెదక్ నియోజకవర్గంలో డ్రైవరన్నలకు 2 లక్షల ప్రమాద భీమా కల్పిస్తున్నట్లు ప్రకటించారు. నిరంతరం ప్రమాద భీమా పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గత 14 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మెదక్ నియోజకవర్గంలో పేదలకు, నిరుపేదలకు ఎన్నో రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని వారు గుర్తు చేశారు. అదేవిదంగా డ్రైవరన్నలకు తక్కువ వేతనంతో ఎక్కడో కూటి కోసం పని చేస్తుంటారని, వాళ్ల ఆరోగ్య పరిస్థితి దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి 2 లక్షల రూపాయల ప్రమాద భీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ నాయకులు మామిళ్ల ఆంజనేయులు, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీకాంతప్ప, గూడూరు ఆంజనేయులు, శ్యాంరెడ్డి, నాగులు, శ్యాం సుందర్, లాలూ, చందుగౌడ్, ఇస్మాయిల్, మహేందర్‌రెడ్డి, అమీర్, రామావు, తర్య, నయీమ్, మహేష్, ఆదిల్, ముజాంబిల్, ప్రభాకర్, దాస్, పరమేష్, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.



ప్రమాద భీమా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## ఆరుతడి పంటల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

### మండల వ్యవసాయ శాఖ అధికారి రాజనారాయణ

**రామాయంపేట,జూలై 20, ప్రభాతవార్త:** ప్రస్తుతం కురుస్తున్నటు వంటి వర్షాల నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటలపై అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లేని పక్షంలో పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని రామాయంపేట మండల వ్యవసాయ శాఖ అధికారి రాజ నారాయణ అన్నారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్నటువంటి వర్షాల ప్రభావం వల్ల ఆరుతడి పంటలైన ప్రతి, మొక్కజొన్న,కంది, సోయాబీన్, మినుము,పెసర వంటి పంటలలో నీరు నిలవడం వల్ల మొక్కల యొక్క వెరు వ్యవస్థకు సరైన పోషకాలు గాలి అందకపోవడం వల్ల పంటలు ఎర్రబడి ఎదుగుదల లోపిస్తుందని వివరించారు. అందుకు రైతులు కోన్న జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుందని ముఖ్యంగా క్షేత్రంలో నిలిచినటువంటి నీటిని బయటకు పంపే విధంగా ఏర్పాటు చేసుకోవాలని, వర్షం నిలిచిపోయిన తరువాత ఎడ్లతో గాని, కూలీలతో కాని, దంతి సహయంతో భూమి గుల్ల బారే విధంగా చేయడం ద్వారా భూమిలోని తేమను తగ్గించవచ్చని వివరించారు. అధే విధంగా కలుపు నివారణ కూడ జరుగుతుందని, ఈ వర్ష ప్రభావం వల్ల పంట యొక్క వేరు వ్యవస్థలకు పోషకాలు అందకపోవడం వల్ల పైరు యొక్క ఎదుగుదల లోపిస్తుందని తెలిపారు. దీని నివారణకు 100శాతం నీటిలో కరిగేటువంటి 19-19-19,13-0-45 వంటి పోషకాలను 5 గ్రా లీటర్ నిటికి కలిపి పిచికారి చేయాల్సి ఉంటుందని ఈ వాతావరణ ప్రభావం వల్ల తెగులు సోకే అవకాశం ఉన్నందున వీటి నివారణకు కార్బన్డిజం, మ్యాన్కో జెబ్ పోడిని 2 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ వర్షాల ప్రభావం వల్ల వరి నాట్లు వేసిన పోలాల్లో నీరు నిలబడే అవకాశం ఉందని, ఎక్కువైన నీటిని కాల్వల ద్వారా పల్లపు ప్రాంతాలకు పంపించే విధంగా ఏర్పాటు చేసుకోవాలని, మూడు నుంచి నాలుగు రోజుల్లో వేసినటువంటి ఎరువు నిటికి కోట్టుకుపోయే అవకాశం ఉన్నందున వర్షం తగ్గిన వెంటనే పోలం యొక్క గట్లను సరిచేసి బూస్టర్ డోసుగా 10-15 కేజీల పోటాష్ కలిపి చల్లుకోవాల్సి ఉంటుందన్నారు. అదే విధంగా గత సీజన్లో కాండ తోలిచే పురుగు,అగ్గి తెగులు ప్రభావం ఎక్కువగా ఉన్నందున పోలం గట్లను ఎలాంటి కలుపు మొక్కలు లేకుండా శుభ్రపర్చుకోవాలని, ఎధైనా తెగులు గాని పురుగును కాని ప్రాథమిక దశలో గుర్తించి వ్యవసాయశాఖ అధికారుల ఆదేశాల మేరకు సస్యరక్షణ చర్యలు చేపట్టినట్లయితే సమర్ధ వంతంగా పంటలను రక్షించుకోవచ్చని మండల వ్యవసాయాధికారి రాజా నారాయణ తెలిపారు.